19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 19 ఫిబ్రవరి 2025 పేజీలు : 8

# దేశ అభివృద్ధి చదువుతోనే సాధ్యం

◆కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 18 : దేశం అభివృద్ధి చెందాలంటే చదువు ద్వారానే సాధ్యం అవుతుందని అందుకోసం విద్యార్థులు పట్టు వదలకుండా చదువుల్లో రాణిస్తూ ముందుకెళ్లి ఉన్నత చదువులు చదవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వ కుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని నరేందర్ రెడ్డి గార్డెన్‌లో జరిగిన వీడ్కోలు వేడుకకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు చదువు ఆపకుండా ఉన్నత చదువులు చదివితే మగవారికి దీటుగా ఉద్యోగాలు చేయాలన్నారు.చెడు వ్యసనాలకు దూరం ఉండి తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకరావలన్నారు. గతంలో జరిగిన పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

### జూట మాటలు చెప్పి

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది



చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 18 : అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి కోసం కాంగ్రెస్ జూట మాటలు చెప్పిందనీ, ఆచరణ సాధ్యం కానీ , అమలు చేయలేని హామీలు వాగ్దానాలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని , బిజెపి పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలని బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. బిజెపి తాజా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్థానిక బిజెపి ముఖ్య నేతలు మరియు గ్రాడ్యుయేట్స్ తో ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణ సమావేశం జరిగింది. అనంతరం కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడారు. పట్టభద్రులను, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు కాంగ్రెస్ హామీ నిరుద్యోగ భృతి రూపాయలు 4000 నేటికీ ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతుందని , ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 56000 బాకీ పడిందన్నారు. పట్టభద్రులకు ఎలాంటి ఉపాధి చూపెట్టకుండా,నిరుద్యోగ భృతి కూడా ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ పట్ల పట్టభద్రులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన

2లో

### పదవ తరగతిలో

# 100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

◆విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 18 : రానున్న పదవ తరగతి పరీక్షల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధతపై మంగళవారం మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం పదవ తరగతి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ అందించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి పరీక్షలు పూర్తయ్యే వరకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపవలసిందిగా కోరాలని అన్నారు. నాలుగు మోడల్ ప్రశ్నపత్రాలను ప్రత్యేకంగా తయారుచేసి విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించాలని ఎంఈఓ లకు సూచించారు.పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని ఎంఈఓలను ఆదేశించారు. ఫ్యాన్లు, లైట్లు, తాగునీరు వంటి వసతులు ఏర్పాటు చేయాలన్నారు. సాయంత్రం విద్యార్థులు అలసిపోకుండా స్నాక్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ప్రభుత్వ హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల చదువును పర్యవేక్షించాలని అన్నారు. హాస్టల్ లోని విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలిపారు. కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

### నాటు సారా తయారు చేయడం

# అమ్మడం చేసినవారికి కఠిన చర్యలు తప్పవు

ఎక్సైజ్ సీఐ సర్వేశ్




చురకలు విలేఖరి, జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 18 : కొడిమ్యాల మండలం తండా గ్రామానికి చెందిన భూక్య రామేశం నాటు సారా విక్రయిస్తున్నాడని సమాచారం అందుకున్న పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అనంతరం కొడిమ్యాల తాసిల్దార్ ముందర హాజరు పరిచి రామేశం వ్యక్తి పై కేసు నమోదు చేసి ఒక సంవత్సర కాలానికి బైండోవర్ 50,000 జరిమాణం విధించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు జరిమాణ కట్టిన రసీదు తీసుకొని జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేష్ కు అందజేశారు.సీఐ మాట్లాడుతూ జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసార తయారు చేయడం గాని అమ్మడం రవాణా చేయడం తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ సర్వేశ్ హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 18 : ప్రతి ఒక్క పట్టభద్రులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలిపే ధ్యేయంగా పనిచేయాలి అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఓటర్లను కోరారు.పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో మంగళవారం రోజున మారుతీ ఫంక్షన్ హల్ లో నిర్వహించిన ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్,- కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి “అల్ఫోర్స్” డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఓదెల మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఒక్క పట్టభద్రునికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఆళ్ల సుమన్ రెడ్డి,జైపాలు రెడ్డి, గోపు నారాయణ రెడ్డి, చీకట్ల మొండయ్యా, ఆకుల మహేందర్, బోడగుంట శంకర్, రెడ్డి రజినీకాంత్, అంబాలా కొమురయ్య, సిరిశెట్టి రాహుల్, చొప్పరి రాజయ్య, కంకణాల భాస్కర్ రెడ్డి, నాగపూరి,రావి పడాల రాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులు మరియు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## జాతర మహోత్సవంలో నాగవెల్లి కార్యక్రమం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఫిబ్రవరి 18 :** మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామాల్లో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవ మహోత్సవంలో భాగంగా మంగళవారం నాగవెల్లి కార్యక్రమం భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం ఒగ్గు దేవతలు అగ్నిగుండం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ కమిటీ అధ్యక్షులు లక్కం మహిపాల్ యాదవ్, ఉపాధ్యక్షులు చెన్నవేణి బాలరాజు, క్యాషియర్ లక్కం మహిపాల్,సభ్యులు భైర నర్సయ్య, గుండెల అంజయ్య,కసాడి గంగమల్లయ్య, బండి శ్రీను, దేశవేణి మల్లేష్, బండ బాలరాజు, బండ గణేష్, దేశవేణి సత్యనారాయణ యాదవ సంఘ సభ్యులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత




**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , ఫిబ్రవరి 18 :** రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత మల్లాపూర్ మండలం లోని సాతా రాం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇందులో ఒకటి పట్టణ శివారులోని రైల్వే బ్రిడ్జి వద్ద, మరొకటి వెంపేటలో పట్టుకున్నట్లు సిఐ తెలిపారు.వీటి యజమానులు ప్రశాంత్, అర్ష మురళి, డ్రైవర్ బాలయ్య ల పై మెట్ పల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్ కేసు నమోదు చేసినట్లు,తదుపరి చర్యల నిమిత్తం ఇసుకను తహసీల్దార్ కు,ట్రాక్టర్, యజమానులపై చర్యల నిమిత్తం కోర్ట్ కు పంపినట్లు సిఐ తెలిపారు. మెటుపల్లి సర్కిల్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేయడం ట్రాక్టర్,లారీల యజమానులు మానుకోవాలి. లేకుంటే కఠిన చర్యలు ఎదుర్కోవలసి ఉంటుంది.

## దళిత బంధు నిధులు విడుదల చేయకుంటే మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం

### దళిత బందు సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కోగిల మహేష్

**నల్లగొండ (చురకలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం రెండవ విడత అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి నిధులు కేటాయించిందని ఎన్నికల నోటిఫికేషన్ వలన ఆగిపోయిన నల్లగొండ నియోజకవర్గంలోని 1050 మంది దళిత లబ్ధిదారులకు వెంటనే నిధులు విడుదల చేయాలని దళిత బంధు సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కోకిల మహేష్ రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ అంబేద్కర్ భవనంలో దళిత బంధు సాధన కమిటీ ఉమ్మడి జిల్లా బాధితుల సమావేశం బడుపుల శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ దళిత బంధు నిధులు విడుదలై నేటికీ దళిత లబ్ధిదారులకు అందించకపోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్రంలో హుజూరాబాద్ మధిర నియోజకవర్గాలలో రెండవ విడత దళిత బంధు అమలు చేసి నల్లగొండ జిల్లాలో అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినా దళితుల రాతలు మారలేదని దళితుల పేర మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులతో పెద్ద ఎత్తున పోరాడుతామని తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్రస్థా యిలో మంత్రులకు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. అయిన ప్పటికీ స్పం దించకపోవడం అన్యాయమని అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ప్రకారంగా అంబేద్కర్ అభయ హస్తం పేరా 12 లక్షల రూపాయల పథకం ఏమైందని ప్రశ్నించారు. దళితుల కోసం ప్రకటించిన పథకాల అమలు చేయుటకు చిత్తశుద్ధి లేకపోవడం అన్యాయమని అన్నారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక జరిగి ప్రొసీడింగ్స్ ఇచ్చి బ్యాంకులో అకౌంట్ లు ఓపెన్ చేసి కలెక్టర్ అకౌంట్లో నిధులు జమ చేసిన వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### 850విద్యార్థుల భవిష్యత్ కు బాసటగా నిలిస్తే

# గులాం అహ్మద్ పై సోషల్ మీడియాలో విషప్రచారం







గుండాగిరికి వ్యతిరేకంగా, బాధితులకు మద్దతుగా మాత్రమే గులాం అహ్మద్ అండగా నిలిచారు. ఖాజా మిన్హాజోద్దీన్, అలీముల్లా ఖురేషి తమపై దౌర్జన్యం చేస్తేనే ఎంపీ అసదుద్దీన్ ఒవైసీనీ కలిశాం.గులాం అహ్మద్ పై, హాఫీజ్ యూసుఫ్ పై, సాజిద్ ఖాన్ పై జరుగుతున్న విష ప్రచారాన్ని ఖండించండి ఆస్థి వారసుడు అబ్దుల్ ముఖీత్, హుదా స్కూల్ సెక్రటరీ ముజాహిద్ లతీఫ్ స్పష్టీకరణకరీంనగర్, ఫిబ్రవరి 18:-నగరంలోని హూదా హైస్కూల్ పై దౌర్జనానికి దిగిన ఖాజా మినాహాజోద్దీన్, ఫసియుద్దీన్ నవాబ్, అలీముల్లా ఖురేషి, రజియుల్లా ఖురేషీల తీరు సరికాదని, విద్యా సంస్థను ఇబ్బందులు పెట్టొద్దని చెప్పిన అంశంపై, 850మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలిచిన ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పై, సున్నీ మర్కజీ మిలాద్ కమీటీ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ పై, పనిగట్టుకుని మిన్హాజోద్దీన్, అలీముల్లా ఖురేషి, మరికొందరు సోషల్ మీడియాలో గత కొన్ని రోజులుగా అసత్యాలతో విష ప్రచారం చేస్తున్నారని, వీటిని కరీంనగర్ ప్రజలు నమ్మవద్దని, ఎంఐఎంను ఒడిస్తామని, రాజకీయ ప్రత్యర్థుల వలె మారి, అసభ్యకరంగా దిగజారడు వీడియోలను పోస్ట్ చేస్తున్నారని, వీరి తీరును సభ్య సమాజం ఖండించాలని హుధా స్కూల్ సెక్రటరీ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతీఫ్ అబ్దుల్, స్కూల్ బిల్డింగ్ యావత్తు ఆస్థి అసలు యజమాని అబ్దుల్ రజాక్ అసలు వారసుడు అబ్దుల్ ముఖిత్ లు వెల్లడించారు. మంగళవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముజాహిద్ లతీఫ్ మాట్లాడుతూ..మిన్హాజుద్దీన్, ఖురేషీల గుండాగిరికి వ్యతిరేకంగా, బాధితులకు మద్దతుగా మాత్రమే గులాం అహ్మద్ వ్యవహరించారని, ఇందులో అతడి స్వార్థం ఏమి లేదన్నారు. ఖాజా మినహాజోద్దీన్, అలీముల్లా ఖురేషి కి సంబంధించిన కుటుంబ సభ్యులు తమపై జులుం, దౌర్జన్యం చేసిన అంశంలో ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీని తాము హైదరాబాద్ వెళ్లి కలవడం జరిగిందని, ఈఅంశంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తమను పోలీసు డిజిపి వద్దకు తీసుకెళ్లి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారన్నారు. ఈనేపథ్యంలో కరీంనగర్ ఎంఐఎం పార్టీకి బాధ్యుడిగా ఉన్నటువంటి గులాం అహ్మద్ హుస్సేన్ ను హూధా స్కూల్ కు సంబంధించిన అంశంలో బాధితులకు మద్దతుగా ఉండమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఓవైసీ ఆదేశాల మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ తమకు సాయం చేశారని పేర్కొన్నారు. ఓవైసీ సాయంతో, గులాం అహ్మద్ హుస్సేన్ కృషితో తమ స్కూలు ఇబ్బందులు తొలగిపోయాయని, లేకుంటే 850 మంది విద్యార్థుల భవిష్యత్తు రోడ్డున పడేవారన్నారు. ఇది చూసి ఓర్వలేక ఖాజా మినహాజద్దీన్, అలీముల్లా ఖురేషి తో పాటు మరికొందరు కలిసి కుట్రతో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ద్వారా గులాం అహ్మద్ హుస్సేన్ పై అతని స్నేహితుడైన హాఫీజ్ యూసఫ్ పై అసభ్యకరమైన వీడియోలను సోషల్ మీడియాలో అసత్యాలతో పోస్టులు చేసి విష ప్రచారానికి తెర లేపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హుధా స్కూల్ అధ్యక్షుడు అహ్మద్ అబ్దుల్ అజీమ్, స్కూల్ వైస్ ఛైర్మన్ ఖాలీద్ లతీఫీ, అబ్దుల్ రజాఖ్ సోదరుడి కుమారులు ఎంఎ లతిప్, షెహబాజ్ మొయిజ్, హాబీబ్ శానావాజ్ తదితరులు పాల్గొన్నారు.

### జూట మాటలు చెప్పి

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**మొదటి పేజీ తరువాయి....** గుణపాఠం చెప్పాలన్నారు. విద్యార్థుల, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది కేవలం బిజెపి యే అన్నారు. అందుకే జరగబోయే ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్ , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రధానంగా టీచర్ ఏమ్మెల్సీ ఎన్నికల్లో రెండు పార్టీ లు ముందే ఓటమి చెందాయనీ, ఆ రెండు పార్టీలకు అభ్యర్థి కరవయ్యారనీ ఎద్దేవా చేశారు. బిజెపి మోదీ ప్రభుత్వ పాలనలో పదేళ్లు లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందనీ, .అంతర్జాతీయ స్థాయి లో భారత్ ఖ్యాతి పెరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధుల తో నే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందనీ, .కేంద్రం ఇచ్చే నిధులు రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం , దేశాభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారి రాజేంద్రప్రసాద్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాడ వెంకట్ రెడ్డి కటకం లోకేష్ పాదం శివరాజ్ మాజీ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ పాల్గొన్నారు.

# రైతుల గోడు పట్టదా... రేవంత్ రెడ్డి ?

**సూర్యాపేట ఫిబ్రవరి: 18 (చురకలు):** ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వక రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయని, అయినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతుల గోడు పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు ఎండి రైతులు ఆందోళన చెందుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇంకా మాటలు చెబుతూ మభ్యపెడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తలుగుతుందని శపించారు.తెలంగాణకు నీళ్లు మలపాలన్న సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని, రాజకీయ కక్షతో మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం నాడు పెద్దగట్టు లింగమంతుల స్వామివారి జాతరలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని చౌడమ్మ తల్లికి బోనం సమర్పించారు. లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న అనంతరం సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 199 టీఎంసీలతో బనకచర్లలో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని, అనుమతుల కోసం ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ మన ముఖ్యమంత్రి మాత్రం కనీసం నాగార్జున సాగర్ ను కూడా మన ఆధీనంలోకి తీసుకురాలేకపోయారని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో కేసీఆర్ గోదావరి జలాలను పారించారని, కృష్ణా పరివాహక ప్రాంతంలోనూ గోదావరి నుంచి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా లక్షా 22 వేల ఎకరాలకు నీళ్లు అందించారని వివరించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదో చెప్పాలని మంత్రి ఉత్తమ్‌కు సవాలు విసిరారు. రాజకీయ కక్షతోనే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారని చెప్పారు. మరో 40 రోజుల పాటు నీళ్లు ఇస్తేనే పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నీళ్లు ఇవ్వడం లేదని ఎండగట్టారు. కేసీఆర్ ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రేమతో పరిపాలించారని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఏ ఒక్క అంశంపై ఆలోచన చేయకుండా పాలిస్తున్నారని చెప్పారు. “14 నెలల్లో 30 సార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదు.

# సంత్ సేవాలాల్ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేశారు

## -జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 18 :** సంత్ సేవాలాల్ మహారాజ్ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేశారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బంజారా భవన్లో నిర్వహించిన భోగ్ భండార్ ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దురాచాలను అశాస్త్రీయమైన అపోహాలను నమ్ముతూ జీవిస్తున్న బంజూరా జాతులను తన ఆలోచనలు, ప్రసంగాలతో సేవాలాల్ చైతన్యపరిచారన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రకృతి ప్రేమికుడని,సంత్ సేవాలాల్ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేశారన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బంజారాలకు పోస్ట్మెట్రిక్ ఏర్పాటుకు రూ. 1 కోటి నిధులు కేటాయించగా, స్థలం మంజూరు చేయగా, స్థల సమస్య ఉందని, మార్చిలో మరొక స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లా బంజారా భవన్ నిర్మాణానికి రూ.50లక్షల నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు, సీఎం రేవంత్రెడ్డి సహకారంతో బంజారాల అభివృద్ధి, ఆత్మగౌరవానికి కృషి చేస్తానన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఏకలవ్య పాఠశాల మంజూరుకు నిజామాబాద్ ఎంపి అర్వింద్ కలిసి కేంద్రమంత్రిని కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్పల్లి సుధాకర్, దశరథ్ నాయక్, భూక్య నరేందర్, అజ్మీరా సంతోష్ నాయక్, అరుణ్, ప్రభాకర్, నందు నాయక్, చిరంజీవి, రాజు నాయక్, బంజారా సంఘసభ్యులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

## -మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 18 :** బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అన్నారు. మంగళవారం రాయికల్ మండలం ఇటిక్యాల్ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటిక్యాల గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ ఐకమత్యంగాఉండి జిల్లాలోనే ఆదర్శవంతంగా నిలుస్తున్నారని, ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు స్పందన,గ్రామ శాఖ అధ్యక్షులు ప్రతాపరెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,యూత్ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్,మండల నాయకులు మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్, కొల్లూరి వేణు,తురగ శ్రీధర్ రెడ్డి,మారం పెల్లి రాణి,పోతన వేణి రాజేందర్ గౌడ్,కడార్ల చంద్రశేఖర్, రుక్కు, మరి పెల్లి నారాయణ గౌడ్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల డిపోలో పవర్ శిక్షణ తరగతులు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఫిబ్రవరి 18 :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించుటకు నైపుణ్య శిక్షణలో భాగంగా ప్రస్తుత పరిణామాలను వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొనుటకు టిజిఎస్ఆర్టిసి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు మంగళవారం కోరుట్ల ఆర్టీసీ డిపోలో సిబ్బందికి పవర్ శిక్షణను డిపో గ్యారేజీలో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డిపో మేనేజర్ పలు అంశాలపై ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కండక్టర్లు, డ్రైవర్లు, హైర్ బస్ డ్రైవర్లు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# 20న ఇటిక్యాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం

**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 18 :** రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 20తేదీ గురువారం రోజున ఇటిక్యాల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రాయికల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ తెలిపారు. కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యులు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేసి మోతే బిందు ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి రేకుర్తి కరీంనగర్ కంటి వైద్య హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు.ఇట్టి శిబిరం రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. శిబిరానికి వచ్చేవారు తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలిపారు. సమాచారం కొరకు ప్రోగ్రాం చైర్మన్ కొమ్ముల ఆది రెడ్డి 9441057050, కో చైర్మన్ బొడ్డం అంజిరెడ్డి 9949681986, కనపర్తి శ్రీనివాస్ 9849366019, మండలోజు శ్రీనివాస్ 9949325389 చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

## భాజపా బలపరిచిన

# ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 18 :** భారతీయ జనతా పార్టీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తే శాసనమండలిలో పట్టబధ్రుల ఉపాధ్యాయుల గొంతుకై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి అన్నారు. మంగళవారం మెట్పల్లి మండలం ఆత్మకూరు గ్రామంలో మండల అధ్యక్షులు కొమ్ములు రాజ్ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ మేరకు బోగ శ్రావణి మాట్లాడుతూ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గత 14 నెలల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయక ప్రజలను మోసం చేసిందని, నిరుద్యోగుల ఉసురుపోసుకున్న గత బిఆర్ఎస్ పాలన బాటలోని రేవంత్ సర్కార్ నడుస్తుందని యువతకు నెలకు 400 నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ బూటకపు హామీ అయిందని ఎద్దేవా చేశారు.భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తే శాసనమండలిలో పట్టభధ్రుల ఉపాధ్యాయుల గొంతుకై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నియోజకవర్గ కన్వీనర్ ధోనికెళ్ల నవీన్,కాటిపల్లి సురేష్,చుక్క సాగర్,మేడిచేల్మల రవి, కుంట సాయి రెడ్డి, మేడిచేల్మల గణేష్, దినేష్, ప్రశాంత్,రాజశేఖర్,నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏవియన్ ఇన్ఫ్లుయెంజా బర్డ్ ఫ్లూ



**చురకలు ప్రతినిధి,మెట్టుపల్లి, ఫిబ్రవరి 18 :** మండలం లో బ్రాయిలర్, లేయర్ కోళ్ల ఫారాల్లో దాదాపు 5,20,000 కోళ్లు ఉన్నాయి. ఇతర రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ సోకినట్టు వార్తలు వస్తున్న క్రమంలో పశు సంవర్ధక శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కోళ్ల ఫారంలను సందర్శించి వ్యాధి సోకకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. పశు సంవర్ధకశాఖ అప్రమత్తమై అధిక సంఖ్యలో కోళ్లు చనిపోతే వెంటనే పశు సంవర్ధక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని పౌల్ట్రీ రైతులను కోరడం జరిగింది. బర్డ్ ఫ్లూ నేపథ్యం లో చికెన్, కోడిగుడ్లు తింటే మనుషులకు వ్యాధి సోకే ప్రమాదం ఉందని అపోహ ఉంది. కానీ సరిగా ఉడికించిన గుడ్లు, మాంసం నిర్భయంగా తినవచ్చు. 70°c వద్ద వైరస్ చనిపోతుంది కావున చికెన్ గుడ్లు తినడం ఎటువంటి ప్రమాదం లేదు. పూర్తిగా ఉడకని గుడ్లు, మాంసం తినకూడదు. కోళ్ల నుంచి వైరస్ మనిషికి సోకదు. కోళ్లతో దగ్గరగా పని చేసే పౌల్ట్రీ వర్కర్స్ కి దగ్గు జలుబు వంటి ఫ్లూ లక్షణాలు కనిపించే అవకాశం ఉంది. శానిటైజర్ తో చేతులు కడుక్కోవడం, మాస్క్ ధరించడం వంటి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే సరిపోతుంది.డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ మండల పశు వైద్యాధికారి, మెట్టుపల్లి మండలం.

# బిజెపి నాయకులకు సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 18 :** మెట్ పల్లి పట్టణానికి చెందిన వంజరి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొమ్మల శంకర్ నివాసానికి మంగళవారం ఎన్నికల ప్రచారంలో బిజెపి ఎల్బి నగర్ ఇంచార్జి సామ రంగారెడ్డి, నాయకులు బద్దం ప్రేమమహేందర్ రెడ్డి రాగా వారిని స్థానిక నాయకులతో శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్పల్లి సుఖేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, నల్లా వెంకటేశ్వర్లు, నాగేశ్వర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 18 :** అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న మెట్పల్లి ఎక్సైజ్ సీఐపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మెట్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెట్పల్లి ఎక్సైజ్ సీఐ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానాన్ని అరికట్టడంలో విఫలమయ్యారని, మెట్పల్లి ఎక్సైజ్ సీఐపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు రైసోద్దీన్, ఖాజా అజీమ్. ఏఎంసి డైరెక్టర్ సంగు గంగాధర్, పొన్నాల ఏల్లేష్, షేర్ భరత్. విజయ్ పాటిల్, సంతోష్, రాజేందర్తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్కు సన్మానం

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 18 :** మెట్ పల్లి పట్టణంలోని 21వ వార్డుకు చెందిన దానివేణి గంగాధర్ భారత ఆర్మీ జవాన్ గా విధులు నిర్వర్తిస్తుండగా ఇటీవలే స్వగ్రామానికి రాగా పట్టణ నాయకులు మంగళవారం గంగాధర్ను కాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశాన్ని రక్షించడానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టి దేశాన్ని కాపాడుతున్న వీర సైనికులకు ప్రతి ఒక్కరు వెన్నుదన్నుగా ఉండాలన్నారు.విశ్రాంత ఎంఈవో ఆసంద్రావు,నాయకులు గుంటుక గంగాధర్,గుండు ప్రభాకర్,నాగయ్య, బెజ్జారపు మురళి, తోకల సత్యనారాయణ, గుండు మోహన్, డా. చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా బిసి కుల గణన చేపట్టాలి

**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 18 :** దేశవ్యాప్తంగా జరిగే కుల గణనలో బిసి కుల గణనను ప్రత్యేకంగా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మెట్ పల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కుల గణనలో బీసీ లెక్కలు తీసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచా లని డిమాండ్ చేశారు. రాయితీలతో రాజీ పడకుండా బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలన్నారు. కులాలుగా ఐక్యమై రాజకీయంగా బీసీలు సంఘ టితం కావాలని, జెండాలు మోసే పదవులు కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నామినేటెడ్ పోస్టుల్లో, పాలనపరమైన పదవుల్లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. దేశవ్యాప్తంగా జరిగే జాతి జన గణనలో బిసి కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందనీ, ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిసిల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం బిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి రూ. 50వేల కోట్ల నిధులను కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, మెట్ పల్లి బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి, నాయకులు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, ఖాజా అజీమ్, ఆకుల ప్రవీణ్, విజయ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# రేగుంట పాఠశాలలో మధ్యాహ్న భోజనం బంద్

**-నిర్వాహకులు, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం**




**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 18 :** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో రేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకుల నిర్లక్ష్యంతో మధ్యాహ్న భోజనం బంద్ చేసిన సంఘటన మంగళవారం మండలంలో చర్చాంశగా మారింది. పాఠశాలలో 116 మంది విద్యార్థులుండగా మధ్యాహ్న భోజన సమయంలో భోజనం చేసే క్రమంలో విద్యార్థులు అన్నం వాసన వస్తుందని గుర్తించి ఉపాధ్యాయుల దృష్టికి తీసుకరాగా మధ్యాహ్న భోజనం ఇంటికి వెళ్లి తినమని ఉపాధ్యాయులు చెప్పడమే కాకుండా కనీసం నీటి సౌకర్యం గత కొన్ని రోజుల నుంచి లేకపోవడంతో విద్యార్థులు ఇంటి నుంచి మంచినీటిని తీసుకురావాల్సిన పరిస్థితి నెలకొంది. అన్నం వాసన రావడానికి కారణం బ్లీచింగ్ పౌడర్ కలిపిన నీటితో బియ్యాన్ని కడిగి వండినట్లు విద్యార్థులు చెబుతున్నారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడిని వివరణకై చురకలు ఫోన్ ద్వారా సంప్రదించగా స్పందించకపోవడం పలు అనుమానాల కు తావిస్తోంది. సంబంధిత జిల్లా, మం డల అధికారులు ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించాల్సిన అధికారులు తూతూ మంత్రంగా పర్యవేక్షిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 18 :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో నిర్వహించే కంటి,గుండె,క్యాన్సర్ వైద్య శిబిరాలను పట్టణ గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ మేరకు మంగళవారం మెట్ పల్లి మండల జగ్గాసాగర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిర నిర్వ హించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం రేకుర్తి హాస్పిటల్ వైద్యుల డాక్టర్ తో కంటి పరీక్షలు చేశారని దాదాపు 300 మంది కంటి వైద్య శిబిరానికి హాజర వడంతో విశేష స్పందన లభించిందని మాట్లాడారు. ఇందులో 50మందికి ఆపరేషన్ అవసరం ఉండగా ఉచితంగా ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి రేకుర్తి హాస్పిటల్ కి పంపించడం జరుగుతుం దని ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. సెక్రెటరీ గూండా రాకేష్, క్యాషియర్ నాంపల్లి వేణుగోపాల్,గడ్డం శంకర్ రెడ్డి, వెల్మల శ్రీనివాస్ రావు, తిరుపతి రెడ్డి,జెవిడి రవి,లింగం లయన్స్ క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుడిమెట్లను కూల్చిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 18 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని దుమాల గ్రామ సమీపంలో గల మడలేశ్వర స్వామి ఆలయ మెట్లను కూల్చివేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మంగళవారం డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుమాల సమీపంలో గత ఎనిమిది సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ తీర్మానం చేసి రజకులకు 14 గుంటల ను భూమిని ఇవ్వడం జరిగిందన్నారు దానిలో ఆలయం నిర్మాణం చేసుకొని తమ కులవృత్తిని కొనసాగిస్తుందగా ఈ మధ్యకాలంలో ముగ్గురు వ్యక్తులు ఆ 14 గుంటలలో మా స్థలం ఉన్నదని ఐదు రోజుల క్రితం చెట్లను నరికివేసి స్తంభాలను కూల్చి వేయడం జరిగిందన్నారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఇరువర్గాలు సంయమనం పాటించాలని పోలీసులు నిర్దేశించారు అయినప్పటికీ కొంతమంది వ్యక్తులు మంగళవారం తెల్లవారు జామున గుడిమెట్లను కూల్చి వేయడం జరిగింద న్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు ఆలయ మెట్లను పరిశీలించారు జిల్లా రజక సంఘం అధ్యక్షులు దుబ్బాక రమేష్ మండల మండల రజక సంఘం అధ్యక్షులు కంచర్ల నర్సింలు నాయకులు కొన్ని కొన్నే పోచయ్య బాలమల్లు రవి సతీష్ రజక సంఘం సభ్యులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**చురకలు విలేకరి,ఎండపల్లి, ఫిబ్రవరి 18 :** ఎండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన వడుకాపురం శ్రీనివాస్ మృతి చెందగా మృతుని కుటుంబం ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస రావు తన వంతుగా రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకులతో బాధిత కుటుంబానికి అందించారు. గ్రామానికి చెందిన పొలాడి కిషన్ రావు రూ. 2వేలు, పేరాల శ్రీపతిరావు, తూకుంట్ల వసంతరావు, బద్దెనపెల్లి లచ్చయ్య, గాదె విజయ్ కుమార్, కంది విష్ణు మనిషికి ఒక వెయ్యి చొప్పున 12వేలను పోగు చేశారు. మృతుడి ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం వడకాపురం అశోక్, వడకాపురం అంజయ్య, వడకాపురం లక్ష్మణ్, కంది విష్ణు చేతుల మీదుగా మృతుడి తల్లి జెన్నమ్మ, భార్య శ్యామలకు నగదు అందించారు.

## హైకోర్టు జడ్జిని కలిసిన న్యాయవాదులు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 18 :** హైదరాబాద్ లోని హైకోర్టులో జడ్జి, జగిత్యాల జిల్లా ఫో ర్టు పోలియో జడ్జి ఈవి వేణుగోపాల్ ను మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ మెట్ పల్లిలో జిల్లా అడిషనల్ కోర్టు, కోర్టు నూతన కాంప్లెక్స్ భవనం మంజూరుకు కృషి చేయాలని కోరారు. అనంతరం హైకోర్టు జడ్జి ఈవి వేణుగోపాల్ సానుకూలంగా స్పందించి వెంటనే అమలు అయ్యేలా చూస్తానని తెలిపారని అధ్యక్షుడు లింబాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాంబాబు, న్యాయవాదులు మగ్గిడి వెంకట నరసయ్య, సిహెచ్ ఆనంద్ గౌడ్, అశోక్ ,శేషు ప్రవీణ్ లతో పాటు హైకోర్టు న్యాయవాదులు కోమిరెడ్డి కరం , విజయ్ ఆజాద్, అల్లూరి దివాకర్ రెడ్డి ,పసునూరి మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## హే చికీత చిత్రం షూటింగ్ ప్రారంభం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 18 :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూరు, లచ్చక్కపేటలో మంగళవారంఅభినవ్ మణికంఠ, దివిజా ప్రభాకర్, తన్మయి ప్రధాన పాత్రలు పోషిస్తున్న హే చికీత చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. నాగునూరు లచ్చక్కపేటకు చెందిన ధన్ రాజ్ లెక్కల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమరావతి మూవీ మేకర్స్, సుందరకాండ మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై గరుడవేగ అంజి, అశోక్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నాగునూరు, లచ్చక్క పేటతో సహ జిల్లాలోని పలు లొకేషన్లలో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. పృథ్వీరాజ్, దేవి ప్రసాద్, ప్రభాకర్, డైరెక్టర్ వీర శంకర్, బలగం సుజాత, గంగవ్వ, ముక్కు అజయ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. నిర్మాతలు గరుడవేగ అంజి, అశోక్, కళాశ్రీ గుండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

### వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో

# మైనింగ్ రంగానికి కీలక పాత్ర

**-క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో అవకాశాలపై సింగరేణి అధ్యయనం**

**-ఎంఈఏఐ జాతీయ సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**







**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 18 :** మన దేశాన్ని 2047 నాటికి అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని...ముఖ్యంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయ మైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని సింగరేణిసీఎండీ ఎన్.బలరామ్ అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్యయనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు , ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని, రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో "ఖనిజ అన్వేషణ: ఆత్మనిర్భర్ వికసిత భారత్ - 2047 వైపు ముందడుగు" అన్న అంశంపై హైదరాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు.లిథియం, కోబాల్ట్, నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు. ముఖ్యంగా మన దేశాన్ని 2070 నాటికి నెట్ జీరో గా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు. వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయొచ్చన్నారు. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్లో విస్తృతంగా ఉపయోగించుకోవాలన్నారు. అక్రమ మైనింగ్ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు.ఈ సదస్సులో ఎన్ఎండీసీ డైరెక్టర్ (కమర్షియల్)వి.సురేశ్, డైరెక్టర్ (టెక్నికల్) , ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్పతి, ఎన్ ఎల్ సీ విశ్రాంత సీఎండీ సురేంద్ర మోహన్ మాట్లాడారు. సింగరేణి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.

# నుమాయిష్‌లో సింగరేణి స్టాల్‌కు రెండవ బహుమతి

**-అభినందించిన సీఎండీ ఎన్.బలరామ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (సింగరేణి భవన్) ఫిబ్రవరి 18 :** హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) లో సింగరేణి సేవా సమితి ఏర్పాటు చేసిన మహిళా శక్తి మార్కెట్.. స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్ కు ద్వితీయ బహుమతి లభించింది. నుమాయిష్ లో మొత్తం 2200కు పైగా స్టాల్స్ను ఏర్పాటు చేయగా.. ఇందులో ప్రభుత్వ విభాగంలో సింగరేణి సేవా సమితి స్టాల్కు బహుమతి లభించింది. సోమవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. స్టాల్ డెకరేషన్, వస్తు విక్రయాలు జరుగుతున్న తీరు, సందర్శకుల అభిప్రాయాలు తదితర అంశాలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు ఉత్తమ స్టాల్స్ను ఎంపిక చేసినట్లు సొసైటీ నిర్వాహకులు వెల్లడించారు.నుమాయిష్ లో ప్రదానం చేసిన బహుమతిని ఈడీ (మార్కెటింగ్), జీఎం(కో ఆర్డినేషన్), సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎస్డి.ఎం.సుభానీ, పీఆర్వో , సేవా సమితి కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ శ్రీ శ్రీకాంత్ లు సీఎండీ ఎన్.బలరామ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ... సింగరేణి స్టాల్ కు బహుమతి ద్వారా గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోనూ మహిళల స్వయం ఉపాధి కోసం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణలు అందజేస్తున్నామన్నారు. అలాగే స్వయంగా యూనిట్లు ఏర్పాటు చేసుకున్న మహిళల వస్తువులను విక్రయించేందుకు వీలుగా హైదరాబాద్ నుమాయిష్ లో ప్రతీ ఏటా స్టాల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే కాకుండా ఉప్పల్ శిల్పారామంలోనూ సేవా సమితి స్టాల్ ద్వారా సేవా ఉత్పత్తులను విక్రయించేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతీ యువకులకు కూడా సంస్థ తరఫున వృత్తి శిక్షణలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.45 రోజుల పాటు సాగిన నుమాయిష్ లో సింగరేణిని లోని 10 ఏరియాలకు చెందిన మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 6 లక్షలకు పైగా విలువ చేసే క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగ్లు, మగ్గంపై తయారీ చేసిన ఉత్పత్తులను విక్రయించారు. తమకు గత 20 ఏళ్లుగా నుమాయిష్ లో స్టాల్స్, హైదరాబాద్ లో వసతి ఏర్పాటు చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి సేవా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### మోడల్ స్కూల్లో మహిళా శిశు

## సంరక్షక శాఖావారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**చురకలు విలేఖరి చిగురుమామిడి ఫిబ్రవరి 18 :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ములకనూరు మోడల్ స్కూల్లో మహిళా శిశు సంరక్షక శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందులో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు కవిత,శైలజ మాట్లాడుతూ విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం ఏ విధంగా ఉంటుందో,విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తును ఏ విధంగా కోల్పోతున్నారో వాస్తవిక సంఘటనల ఆధారంగా వివరించారు.మత్తు పదార్థాల బారిన పడకుండా బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్, తెలుగు ఉపాధ్యాయ బృందం సరిత ఝాన్సీ పావని, రమ్య పాల్గొన్నారు.

## ఉన్నత విద్య లక్ష్యంగా విద్యార్థులు పురోగతిని సాధించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 18 :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక లోని జిల్లా పరిషత్ పాఠశాల నందు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ ఉన్నత విద్య, స్కాలర్షిప్ యొక్క ప్రాముఖ్యత అలాగే బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తు, బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు మరియు అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ బ్లాండిన, పాఠశాల ఉపాధ్యాయులు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఉమాదేవి, ఐసీపీఎస్ బృంద సభ్యులు, సఖి లీగల్ కౌన్సిలర్ సుమతీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థుల ఇంటర్నెల్ మార్కుల తనిఖీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 18 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో మంగళవారం మండల విద్యాధికారి జి. కృష్ణహరి అధ్వర్యంలో ఉపాధ్యాయ అధికారులు పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ పరీక్షల మార్కులను తనిఖీ చేశారు. మార్చి 21 నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఇంటర్నల్ మార్కులు వార్షిక పరీక్షలలో కలపనున్నందున విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల రికార్డులలో వేసిన మార్కులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల, పాఠశాల పరిస్థితులను కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో ఎల్లారెడ్డి పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహరాచారి, బొప్పాపూర్ హై స్కూల్ ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి , అల్మాస్పూర్ హైస్కూల్ ఇంగ్లీష్ టీచర్ కె.లక్ష్మణ్ పాల్గొన్నారు.

## 20న చలో విద్యుత్ సౌధ



**చురకలు విలేఖరి వీణవంక, ఫిబ్రవరి 18 :** సమస్యలు పరిష్కరించేలానే డిమాండ్తో ఈ నెల 20న హైదరాబాద్లో చేపట్టే చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీవీఏసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఊట్ల ప్రభుదాస్ ప్రకటనలో కోరారు. రాష్ట్రంలోని 23 వేల మంది ఆర్టిజెన్లను కన్వర్షన్ చేయాలని కోరుతూ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వం ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. చలో విద్యుత్ సౌధ కార్యక్రమానికి వేలాది మంది తరలిరావాలని, వీరితో కలిసి సీఎండీకి వినతిపత్రం అందజేస్తామని ప్రభుదాస్ తెలిపారు. ఆర్టిజెన్లను కన్వర్షన్ చేయకపోతే భవిష్యత్తో జరిగే పరిణామాలకు ప్రభుత్వం, యాజమాన్యమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించే వరకు దశల వారీగా ఆందోళనలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

# నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుగా డాక్టర్ అంజిరెడ్డి

**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 18 :** పట్టభద్రుల ఎమ్మెల్సీ కరీంనగర్ నిజాంబాద్, మెదక్, అదిలాబాద్,ఉమ్మడి జిల్లాల అభ్యర్థి డాక్టర్ చిన్నమలై అంజిరెడ్డి కి బిజెపి పార్టీ మద్దతుగా మంగళవారం వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామాలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లి గ్రామంలోనీ 344.345 బూత్ లో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహా రాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రతి ఇంటికి వెళ్లి గ్రాడ్యుయేటర్స్ ని కలిసి మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కౌన్సిల్ లోకి నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుగా



డాక్టర్ చిన్నమలై అంజి రెడ్డి ని గెలిపించి పంపించండి అలాగే ప్రభుత్వ ఉద్యోగుల అనేక సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి డాక్టర్ చిన్నమాలై అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని అభ్యర్థించారు. దేశం కోసం నరేంద్ర మోడీ సుపరిపాలన కోసం నిరంతరం కష్టపడుతున్నారు. కానీ ఈ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుంది. ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా అమలు చేయడం లేదని కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించే పరిస్థితుల్లో లేరని ప్రజల మనసు నుండి విశ్వాసం కోల్పోయిందని రకరకాలుగా పథకాలను ప్రకటనలు చేస్తూ తికమకలకు గురి చేస్తున్నారని రేవంత్ రెడ్డి పరిపాలన పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు. రాబోయేది ఈ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమని అదేవిధంగా మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి బలపరిచిన అభ్యర్థి అయిన అంజిరెడ్డి కి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో ఇన్చార్జి గొడుగు వినోద్ ,ప్రభారీలు తిప్పని సమ్మయ్య ఉడుత కుమార్ ,నాయకుడు హరీష్ రెడ్డి ,అరవింద్ ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఏర్పడిన గుంతను పూడ్చిన జర్నలిస్టులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట,ఫిబ్రవరి 18 :** జనం కోసం జర్నలిస్టులు అనే నినాదంతో సామాజిక సేవలో తాము భాగస్వాములం అవుతామని నిరూపించారు ఎల్లారెడ్డి పేట మండల జర్నలిస్టులు.సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి లోని పదిర బ్రిడ్జి సమీపంలోని రహదారిపై పెద్ద గుంత ఏర్పడి ప్రయాణికులకు ప్రయాణానికిప్రమాదంగా మారింది.ప్రధాన రహదారిపై ప్రమాద కర గుంత ఏర్పడటం పలువురు ఆందోళనగా వ్యక్తం చేయడం,పత్రికల్లో వార్తలు ప్రచురితమయిన అధికారులు, నాయకులు అట్టి గుంతను పూడ్చడ ములో ఎవరూ పట్టించుకోక పోవడంతో అట్టి గుంత అలాగే మిగిలి పోయింది. ప్రజల ప్రాణాల పై ఎవరికి పట్టింపు




లేకుండా పోయింది. వందలాది వాహనాలు ఆ బ్రిడ్జి పై నుండి వెళు తుంటాయి.బ్రిడ్జికి ప్రక్కనే ఏర్పడ్డపెద్ద గుంత ఆర్ అండ్ బి అధికారుల ,స్థానిక నేతల నిర్లక్ష్యానికి నిదర్శనంగా అలాగే మిగిలిపోయి వుండటాన్ని గుర్తించిన ఎల్లారెడ్డి పేట ప్రెస్ క్లబ్ కు చెందిన జర్నలిస్టులు తామున్నామంటూ ముందుకు వచ్చారు.ప్రజల ప్రాణాలు కాపాడాలని నిర్ణయించి ప్రజల కొరకు జర్నలిస్టు అనే నినాదంతో పదిర బ్రిడ్జి పై ఏర్పడ్డ గుంతను పూడ్చడానికి అవసరమయిన కంకర,సిమెంట్ మిక్చర్ ను ట్రాక్టర్ లో తీసుకొని వెల్లి జర్నలిస్టులు సిమెంట్ తోగుంతను పూడ్చి వేశారు.పూడ్చిన గుంత పై సిమెంట్ ఆరిపోయేలా ,వాహనాలు వెళ్లకుండా అడ్డుగా చెట్లకొమ్మలు, కర్రలు పెట్టి రక్షణ చర్యలు చేపట్టారు. ప్రమాద కర గుంతతో ప్రజల ప్రమా దాలకు గురికాకుండా ముందుకు వచ్చి శ్రమదానం చేసిన జర్నలిస్టులను పలువురు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట ఎదురుగట్ల ముత్తయ్య గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుంపేటి గౌరీ శంకర్ , ప్రధాన కార్యదర్శి శ్యామంతుల అనిల్ కుమార్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు బుర్క బాబ్జీ , కూలేరి కిషోర్ , దుర్గం విజయ్ , కూలేరి కిషోర్ , షరీఫ్ , శ్రీరామోజీ ప్రవీణ్ , ఉరిమండ్ల నరేష్ రెడ్డి , అందే బాలకృష్ణ , సన్నీ సురేష్ యాదవ్ లు కలిసి గుంతను పూడ్చి పలువురికి ఆదర్శంగా నిలిచారు.

# మార్చి 6 నుంచి బీసీల పల్లె బాట

**-బీసీ ఆజాది జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఫిబ్రవరి 18 :** బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా చిట్కూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్, అసెంబ్లి అధ్యక్షులుగా జంగా కొమురయ్య ల నియామకం.బీసీల పోరాటాన్ని తెలంగాణలోని పల్లెల్లో విస్తృత పరుస్తామని దానికోసం కార్యాచరణలు బాగా ముందుకు సాగుతున్నామని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్



కుమార్ అన్నారు.ఈరోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విజయ్ కుమార్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లా డారు, గ్రామ గ్రామాన బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై బీసీల హక్కుల కోసం పోరాటం చేయనున్నట్లు తెలిపారు బీసీల జాగృతి కోసం మార్చ్ 6 నుంచి గ్రామ గ్రామాన పల్లెబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గ్రామ గ్రామాన బీసీ కులాల నాయకులు, బీసీలు, అంబేద్కర్ వాదులు, మేధావులు, ఉద్యమకారులు, ప్రగతిశీల వాదులు విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మలి విడుత కుల గణన ప్రక్రియ ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు జరుగుతుందని, అందులో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వివరాలు అందించాలని, కుల గణన విజయవంతం చేయాలని కోరారు,బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా చిట్కూరి శ్రీనివాస్, అసెంబ్లీ అధ్యక్షులుగా జంగ కొమురయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలకమర్రి శ్రీనివాస్, బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ పంజాల రేవంత్ గౌడ్, నాయకులు రాజు, గోనే రాములు, కొండవేని ప్రవీణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో

# పాల్గొన్న తూము రవీందర్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 18 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో అంతర్గాం మండల్ తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకి ఊరేగింపులో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ బొంకురి శంకర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజగోపాల్ తో పాటు భారీ ఎత్తున భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



# ఆన్లైన్ మోసాలకు గురికాకండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 18 :** ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని పేటీఎం ఇన్చార్జి ఎస్ఐ లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో పెద్దపెల్లి, రాఘవాపూర్ గ్రామం లోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. అమ్మాయి లకు ఎలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు హెడ్ మాస్టర్ హనుమంత్ మరియు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్స్‌కు కొండంతా అండ కాంగ్రెస్ ప్రభుత్వం

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్**

**నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 18 :** గ్రాడ్యుయేట్స్, నిరుద్యోగులకు నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి గ్రాడ్యుయేట్స్ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు పాటు పడుతున్నారని పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించలేదని, కేవలం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్లకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, ఇతర పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి మోసపోవద్దని సూచించారు. ఇతర అభ్యర్థులు చెబుతున్న మోసపూరిత హామీలను నమ్మవద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి నాయకులు లేనిపోని హామీలు గుప్పిస్తూ గ్రాడ్యుయేట్లను మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా వ్యవ హరించాలని సూచించారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారానికి ఏ మేరకు కృషి చేశారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఇక్కడ మాత్రం అనేక హామీలు ఇస్తూ గ్రాడ్యుయేట్లను మోసం చేసేందుకు బిజెపి నేతలు వస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తేనే గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం అవుతాయని, గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలనకు పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా తయారు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నదని తెలిపారు. ఇందుకోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గ్రాడ్యుయేట్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేందర్ రావు కోరారు.

# దేశంలో అసమర్థ ఎంపిల లిస్టులో బండి సంజయ్‌ది అగ్రస్థానం

**-మైనారిటీల మీద విద్వేషం వెళ్లగక్కి బండి రాజకీయ పబ్బం గడుపుకోవడం సిగ్గుచేటు**

**-కేంద్ర మంత్రి బండి సంజయ్ పై సంచలన వ్యాఖ్యలు చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఫిబ్రవరి 18 :** కూట్లో రాయి తీయనోడు ఏట్లో రాయితీసినట్టుగా కేంద్రమంత్రి బండి సంజయ్ తీరు ఉందని, ఓటేసిన కరీంనగర్ ప్రజలకు ఏమి చేయని బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీని ఏమొహం పెట్టుకొని విమర్శిస్తాడని, నిత్యం వార్తల్లో నిలవడం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్, ప్రతిరోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని తిట్టడం, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం, మంత్రులపై ఆరోపణలు చేయడం, ఎమ్మెల్యేలను టార్గెట్ చేయకుంటే రోజు పూట గడవని పరిస్థితిగా మారిపోయిందని కూడా చైర్మన్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శిం చారు. నగరంలోని సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో బండి సంజయ్ వందలాది మందిని బ్లాక్మెయిల్ చేసి ఎమ్మెల్యే టికెట్లు ఇప్పిస్తానని జబర్దస్తీ గా కొందరిని టార్గెట్ చేసి డబ్బులు దండుకోవడం వల్లనే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఊడిపోయిందని బిజెపి పార్టీలో జరిగిన ప్రచారం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వెన్నుపోటు కుట్రలకు కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్ బిజెపి పార్టీ అని నాడు బ్రిటిష్ వారి అడుగులకు మడుగుల అదే పాలసీని అనుసరిస్తూ దేశంలో కులాల పేరుతో మతాల పేరుతో ప్రజల మధ్య వైశామ్యాలను రగిలించి విభజన రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపిని రాష్ట్ర ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు 8 మంది బిజెపి ఎమ్మెల్యేలు ఉండగా వారిలో ఏ ఒక్కరికి ఒకరిపై ఒకరికి భరోసా లేదని వారి మధ్య సఖ్యత కోల్పోయినట్టు కనిపి స్తుందని ఎద్దేవా చేశారు. కేవలం ఉనికి కోసమే బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వం పై గోబెల్స్ విషయ ప్రచారానికి తెగబడుతున్నాడని దుయ్యబెట్టారు. నైతికతలేని వ్యక్తి కాంగ్రెస్ పార్టీ ఎంపీలను ఎమ్మెల్యేలను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలోని అసమర్థ ఎంపీలలో బండి సంజయ్ అగ్రస్థానంలో నిలబడి రికార్డు సృష్టించ బోతున్నాడని ఎద్దేవా చేశారు. నాడు కెసిఆర్ తెలంగాణను అప్పులపాలు చేస్తే నేడు రాష్ట్రంపై నరేంద్ర మోడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా ఏ ముఖం పెట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఓట్లు అడుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి దేశంలో లక్షలాది మంది ఉద్యో గాలను తొలగించి నేడు పట్టభద్రులను ఓట్లు అడగడం బిజెపి పార్టీకి తగద న్నారు కేవలం ముస్లిం మైనారిటీల మీద ఏదో ఒకటి మాట్లాడి శాంతి సామర స్యాలతో ఉన్నటువంటి తెలంగాణలో మత వైశాల్యాలను రగిలించి ప్రజల మధ్య చిచ్చు పెట్టి తన రాజకీయ పబ్బం గడుపుకోవాలని బండి సంజయ్ నిత్యం వార్తల్లో ఉండేందుకు అనవ సరమైన వ్యాఖ్యలకు తెర లేపుతున్నాడని ఆరోపించారు. ముస్లిం మైనారిటీల మీద విమర్శలు మాని మెజార్టీగా నిన్ను గెలిపించిన సమాజానికి నువ్వు ఏ విధమైనటువంటి న్యాయం చేశావు చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు నీ పార్లమెంటరీ ఆఫీసులో దొంగ దీక్ష చేసి ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకపోయినా దీక్ష మొదలుపెట్టిన 8 గంటలకే ఆకాశం వుడి పడ్డట్లు గ్యాస్ కట్టర్లతో హంగామా చేయించుకున్న అంశం పరిశీలిస్తే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు నీకున్న మ్యాచ్ ఫిక్సింగ్ బయటపడింది అన్నారు సర్వే సంస్థలు స్పష్టంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలవబోతున్నాడని చెబుతున్నాయని ఈ అంశాన్ని పసిగట్టిన బండి సంజయ్ తన తొండి ప్రయత్నాలతో కాంగ్రెస్ పార్టీపై ముస్లిం మైనార్టీలపై అనవసరమైన విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నా డని విమర్శించారు రాబోయే 20 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండి పరిపాలిస్తుందన్నారు.ఈ సమావేశం లో తాజుద్దీన్, శ్రవణ్ నాయక్,కుర్ర పోచయ్యా,జి డి రమేష్,దన్న సింగ్,అర్ష మల్లేశం, భూమా గౌడ్, గంట శ్రీనివాస్,దండి రవి,అస్తపురం రమేష్,నగేష్ ముదిరాజ్, మసుమ్ ఖాన్,మెరాజ్, సిరాజ్,ఖలీల్, బషీర్,రాజకుమార్, సుదర్శన్,ఊరడి లత, ముల్కల కవిత,అస్తపురం తిరుమల,షబానా మహమ్మద్,మంజుల తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 18 :** మొదటి ప్రాధాన్యత ఓటు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి వేయాలని రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి కోరారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మరియు మంథని నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు కోఆర్డినేటర్ ఐత ప్రకాష్ రెడ్డి మంథని మండల పరిధిలోని సూర్యయ్య పల్లె గ్రామంలోని మేరీ మీడియట్రిక్స్ హైస్కూల్ మరియు అలోక్ పబ్లిక్ హైస్కూల్ సంబందించిన ఎమ్మెల్సీ ఓటు పట్టభద్రులను కలిసి.మంత్రి వర్యులు సూచించిన విధంగా నిరుద్యోగులకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీతోనే తగిన న్యాయం జరుగుతుందని వారికి వివరించడం జరిగింది. తదనంతరం నాయకులు మాట్లాడుతూ లిఉమ్మడి మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన ఆల్ఫోర్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి పట్టభద్రులు ఎం ఎల్ సి ఎన్నికల్లో నరేందర్ రెడ్డి క్రమ సంఖ్య 2 పై 1 మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్,తెలంగాణ ఎలక్ట్రిసిటీ మెంబెర్ శేశిభూషణ్ కాచే, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగ రావు, జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకన్న,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ అజీమ్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్ గౌడ్, సూరయ్యపల్లి మాజీ సర్పంచ్ మంథని కర్ణకృష్ణ, ఆర్ల జ్ఞాని, ఆర్ల భానుచందర్ సూరయ్యపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు రావుల నాగేష్, ఆర్ల కార్తీక్, ఆర్ల సాయి కిరణ్, ఆర్ల క్రాంతి మిగితా నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పట్టణంలోని పలు దుకాణాలలో
# బేకరీలపై ఆకస్మిక తనిఖీలు



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , ఫిబ్రవరి 18 :** స్పెషల్ ఆఫీసర్ ఆదేశం ప్రకారం మెట్ పల్లి పట్టణంలోని పలు దుకాణాలలో బేకరీలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగి స్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని సుమారుగా 2500 రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని తెలపడం జరిగింది మరియు కూరగాయల అమ్మే వ్యాపారులకు ప్లాస్టిక్ గురించి అవగాహన చేయడం అయినది దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయి లో నిషేధించి జూటు బ్యాగులు వాడాలని తెలిపినారు కూరగాయలు అమ్మే చిరు వ్యాపారులు మీరిచ్చే కూరగాయలను ప్రజలు ఇంటి నుండి జూటు బ్యాగులు తెచ్చుకోవాలని చిరు వ్యాపారులు ప్రజలకు విన్నవించాలని తెలిపినారు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడినచో ఐదు వేల నుండి 50 వేల వరకు జరిమానా విధించబడునని తెలిపినారు ప్లాస్టిక్ వాడకుండా వ్యాపా రులు సహకరించాలని తెలిపినారు పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మన అందరిదీ దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్లు విజయ్, శ్రీనివాస్, ముజీబ్, ,పున్నం నాయక్, అశోక్, నిజాం,ప్రశాంత్, మహిపాల్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**-జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం**



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 18 :** ట్రాఫిక్ నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం అన్నారు. మంగళవారం పట్టణంలోని అత్యంత రద్దీగా ఉండే టవర్ సర్కిల్ ప్రాంతంలోని పలు దుకాణాల యజమానులతో పాటు, ఆటో స్టాండ్ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లేశం మాట్లాడుతూ వాహనాల పార్కింగ్ కొరకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని దుకాణాల యజమాలకు సూచించారు. పలు దుకాణాల ముందున్న ఎన్క్రోజర్లను సెట్ బ్యాక్ చేశారు. అనంతరం రోడ్లపై కూరగాయలు పెట్టి అమ్ముతున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించి దుకాణాలను తొలగించారు.

## నాణ్యతతో పనులను చేపట్టాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 18 :** నాణ్యతతో పనులను చేపట్టాలని డీఆర్డీవో పీడీ రఘువరన్ సూచించారు. మంగళవారం జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని దామరాజ్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఇంటికి ముగ్గు పోయగా సందర్శించారు. అలాగే మండలంలోని హుస్సేన్ నగర్, ఓబులాపూర్ గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించి మొక్కలకు విరివిగా నీటినందించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో శశికుమార్ రెడ్డి ఏపీవో సతీష్, సరిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్జనపల్లిలో వెలసిన ఎల్లమ్మ తల్లి

**-పెరిగిన సందర్శకుల తాకిడి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 18 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామం లో ఎల్లమ్మ తల్లి వెలిసింది. ఊరు పొలిమేర అయిన పల్లె ప్రకృతి వనం పక్కన గల నీలగిరి ప్లాంటేషన్ కు ఎదురుగా ఎల్లమ్మ తల్లి ప్రతిమలు ఏర్పడటం ద్వారా ఎల్లమ్మ తల్లి వెలిసింది అని తెలుసుకున్న ప్రజలు,సందర్శకులు పెద్ద ఎత్తున ఎల్లమ్మ తల్లిని చూడనికి వెళ్లి చూస్తున్నారు. దాంతో సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు,పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని స్థానికులతో వాగ్వాదం చోటు చేసుకుంది. మేము కేవలం మొక్కులు చెల్లించుకుంటాము అని మా గ్రామ దేవతలను మేము పూజించుకోవడం తప్పా అని అధికారులను ప్రశ్నించారు. భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు

# బీసీల అభ్యున్నతి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**-కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఫిబ్రవరి 18 :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతీ యువకుల ను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా పాటిస్తూ గడిచిన సంవత్సర కాలంలోనే కనీవిని ఎరుగని రీతిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగ కొలువులను ఇచ్చి మాట నిలబెట్టుకున్నది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కనీసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించినటువంటి దద్దమ్మ ప్రభుత్వం దానికి తోడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి పది సంవత్సరాలు కాలం వెళ్లదీసి మరోసారి రెండు పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం కుట్రలు కుతంత్రాలు చేస్తుంది దీనికి నిదర్శనమే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేయకపోవడం అనేది స్పష్టం... ఈరోజు పట్టపద్లో ఎమ్మెల్సీ కోసం టిఆర్ఎస్ మరియు బిజెపి ఒక్కటై చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకొని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలకు పూనుకుంటుంది తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను పకడ్బం దీగా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాబోయే పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఊట్కూరి నరేందర్ రెడ్డిని ని గెలిపిస్తే మరింత ఉత్సాహంతో నిరుద్యోగ యువతీ యువకులకు చేయూతనందిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే బీసీ కులగణన చేపట్టి దేశంలోనే చారిత్రక నిర్ణయాన్ని లిఖించింది.. రాబోయే రోజుల్లో బీసీలకు చట్టసభలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమెంతో మాకంత అనే నినాదాన్ని రాహుల్ గాంధీ పిలుపుమేరకు రేవంత్ రెడ్డి మరియు బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యం లో ముందుకెళ్తుందని కాబట్టి బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు పట్టించుకోకుండా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా నరేందర్ రెడ్డి ని గెలిపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు

# ఇంకుడు గుంతల లబ్ధిదారులకు నేరుగా డబ్బులు ఇవ్వాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 18 :** సింగరేణి సంస్థ రామగిరి మండల పరిధిలోనిఆర్ జి త్రీ పరిధిలోని గ్రామాలైనటువంటి నాగేపల్లి లో ఇంకుడు గుంతల డబ్బులు నేరుగా లబ్ధిదారులకు ఇప్పించాలని మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ముదిరాజ్ కోరారు.ఉపాధి హామీ కూలీలు తాము నిర్మించుకున్న ఇంకుడు గుంతలకు సంబంధించి డబ్బులు ఇప్పించాలని కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తెలిపారు.రామగిరి మండలం సింగరేణి ప్రభావిత గ్రామమైనటువంటి నాగేపల్లి గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం దాదాపు 200 మంది ఉపాధి హామీ కూలీలు ఇంకుడు గుంతలు నిర్మించుకున్నారు.ఇంకుడు గుంతలకు సంబంధించిన కంకర సింగరేణి సంస్థ జిఎంఆర్జి 3 ని ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు సర్పంచులు కోరగా ఉచితంగా లారీల ద్వారా తీసుకొచ్చి గ్రామపంచాయతీ పరిధిలో కుప్పలుగా పోసి ఇవ్వబడిందని,అట్టి కంకరను గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా సరఫరా చేయబడిందని అట్టి కంకర 100 రోజుల కూలీలు ఇంకుడు గుంతలు నింపారని ఆరోపించారు .కాగా లబ్ధిదారులకు రావాల్సిన డబ్బులు సదరు దళారునికి రావడం ఎంతవరకు సమంజసం అన్నారు. రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడ్డ కూలీలకు డబ్బులు చెందకుండా, ఏలాంటి పెట్టుబడి లేకుండా అన్ని ఉచితంగా సమకూర్చుకొని నిర్మించిన ఇంకుడు గుంతలకు దళారులు డబ్బులు తీసుకోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ప్రజలకు ఇంకుడు గుంతల డబ్బులు మంజూరు చేయగలరని ఈ సందర్భం గా పేర్కొన్నారు. కావున నాగే పెల్లి గ్రామ ప్రజలు ఎవరైతే నిర్మించుకున్నా రో గ్రామపంచాయతీలోని పంచాయతీ సెక్రెటరీ గారికి దరఖాస్తు సమర్పించ వలసిందిగా వేడుకుంటున్నాను ప్రజా ప్రతినిధులుగా గెలిచినవారు గ్రామాన్ని కాపాడాలి.కానీ గ్రామాన్ని అడ్డుపెట్టుకొని ఇలా దోపిడి చేయడం సరైనది కాదని పేర్కొన్నారు ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు తక్షణం స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విన్నవించనైనది.

# బాలికలు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 18 :** బాలికలకు చదువుతోనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.కాశ్మీర్ గడ్డలోని ప్రభుత్వ ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మంగళవారం రాత్రి సందర్శించారు.హాస్టల్ లోని మెస్, బాలికల వసతి గదులను, ఆర్వో వాటర్ ప్లాంటు పరిశీలించారు. హాస్టల్ లో కామన్ మెనూ ప్రకారం పోషకా హారం ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్, మెస్, స్టడీ, ఫుడ్ కమిటీ లపై వాకబు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వం తరఫున విద్యార్థులకు అన్ని హాస్టళ్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కామన్ డైట్ మెనూ ద్వారా సమతుల పోషకాహారం అంది స్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాలన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భం గా విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమ య్యే కెరియర్ ఆప్షన్ చార్ట్‌ను విద్యార్థు లతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. కెరియర్ చాట్ ద్వారా విద్యార్థులకు ఉన్న ఉపాధి అవకాశాల గురించి వివరించారు.ఈ సందర్శనలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,ఆర్డీఓ మహేశ్వర్,ఎస్సీ వెల్ఫేర్ ఈడి నాగార్జున, జిల్లా బిసి సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్,హాస్టల్ ప్రత్యేక అధికారి రాం బాబు, వార్డెన్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

# గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా సుధాకర్ గౌడ్



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఫిబ్రవరి 18 :** మెట్ పల్లి గీత పారిశ్రా మిక సహకార సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మంగళవారం ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్టర్ సిహెచ్. మల్లేశం ఆధ్వర్యంలో గీత పారిశ్రామిక సహకార సంఘం మెట్ పల్లి నూతన అధ్యక్షులుగా పూదరి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. డైరెక్టర్లుగా ఇద్దరూ మహిళలు ఏకగ్రీవం ఎన్నికయ్యారని, ఏడుగురు డైరెక్టర్లు ఎన్నికల్లో గెలుపొందినట్టు తెలిపారు. డైరెక్టర్లుగా చెర్లపల్లి సత్యమ్మ, అంగ లక్ష్మీబాయి, ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్, గుండావేని ప్రణయ్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్,గొట్టిపర్తి రాజేందర్ గౌడ్ , బక్కూరి రమేష్ గెలుపొందారు. వీరికి ఎన్నికల అధికారి సిహెచ్ మల్లేశం నియామక పత్రం అందజేశారు. నూతనంగా అధ్యక్షులుగా ఉపాధ్యక్షులకు ఎన్నికైన వారిని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. తమకు ఏకగ్రీవంగా ఎన్నిక సహకరించిన డైరెక్టర్లకు గీత కార్మిక సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్ల చిన్నయ్య గౌడ్, పూదరి శ్యామ్ గౌడ్ చర్ల పెల్లి హనుమాన్ల గౌడు ,సుద్దాల వెంకటనారాయణ గౌడ్ ,ముంజే సత్య నారాయణ గౌడ్ , గొట్టిపడత చంద్రయ్య గౌడ్, కోటగిరి అనిల్ గౌడ్, చర్లపల్లి అరుణ్ దీప్ గౌడ్ ,అంగ రవి గౌడ్ మాదాసు శ్రీను గౌడ్, పుల్ల శేఖర్, చిన్న అంజయ్య, గంగారం, వెంకటేశ్వర్లు, వందల శ్రీనివాస్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి : కంది కైలాసం



**చురకలు విలేఖరి, జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 18 :** జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లె, విద్యానగర్ గౌతమ హైస్కూల్ విద్యార్థులకు ఎడ్ల అంగడి రామాలయం ప్రాంగణంలో జరిగిన వార్షిక స్పోర్ట్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి వాసం భీమయ్య పావురాన్ని ఎగురేశారు. స్కూల్ చైర్మన్ కంది కైలాసం స్పోర్ట్స్ జెండాను ఆవిష్కరించాగా వేయగా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులచే క్రీడాజ్యోతినీ వెలిగించి లాంఛనంగా క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులకు మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉంటారని మెదడు చురుకుగా పని చేసి చదువుల్లో రాణిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన స్కూల్ విద్యార్థులను అభినందించారు. కంది కైలాసం మాట్లాడుతూ స్కూల్ లో విద్యార్థులకు ప్రతి ఏడాది ఇలాగే వార్షిక స్పోర్ట్ మీట్ నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేల ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. పిరమిడ్స్ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను చూపరులను అలరించాయి. విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడ ఈ స్పోర్ట్స్ మీట్ ను చూస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

